క్లుప్తంగా

నూతన కమిటీల ఎన్నిక


నూతన కమిటీ సభ్యులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో గురువారం ఫంక్షన్ హాళ్ల యజమానుల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సుర్కంటి మహేందర్‌రెడ్డి, అధ్యక్షుడిగా దాచేపల్లి రాజుగుప్త , ఉపాధ్యక్షులుగా ఎలమోని ఆగయ్య, సప్పిడి సంజీవరెడ్డి, ప్రధానకార్యదర్శిగా రిక్కల బాలకృష్ణారెడ్డి, కార్యదర్శిగా తాళ్లపల్లి సుధాకర్‌రెడ్డి, కోశాధికారిగా పాలడుగు వెంకటేశం, గౌరవ సలహాదారులుగా బడుగు మాణిక్యం, చీకోటి అంజయ్యలను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మారుపాక సైదులు, వినుకొండ సత్యనారాయణ, చెరుకు సత్యనారాయణ, రిక్కల మహేందర్‌రెడ్డి, పాడుగు భిక్షపతి, పాలకూర్ల గిరి, గుంటూరి సుబ్రమణ్యం, గట్టు సాయికిరణ్, కడగంచి శ్రీశైలం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పలువురు ఫంక్షన్ హాళ్ల యజమానులు సన్మానించారు.

కూరగాయల మార్కెట్ కమిటీ..

పట్టణ కేంద్రంలోని శ్రీరామ కూరగాయల మార్కెట్ కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేవ రాజుముదిరాజ్, ఉపాధ్యక్షులుగా పిల్లలమర్రి జగదీష్, బొబ్బిళ్ల కాశేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా మునీర్‌పాష, కార్యదర్శిగా యాట రాజు, కోశాధికారిగా రషీద్, సాంస్కృతిక కార్యదర్శిగా పాశం వెంకటేశ్, ప్రచార కార్యదర్శిగా దిలీప్‌కుమార్, గౌరవ అధ్యక్షులుగా పి.యాదగిరి, ఎస్.మల్లేష్, జి.శంకరయ్య, పి.రాములు, సలహాదారులుగా బి.రాజేందర్, పి.చంద్రమౌళి, ఎల్.మల్లేష్, సభ్యులుగా వెంకటేశ్, దామోధర్, సత్తమ్మ, అంజమ్మ, గుండ్ల రాజు, మారయ్య, బక్కయ్య, వెంకులు ఎన్నికయ్యారు.

స్ఫూర్తి సంఘం కమిటీ ..

మోత్కూరు : మోత్కూరు చేనేత సహకార సంఘం భవనంలో స్ఫూర్తి సంఘం కమిటీ సమావేశాన్ని గురువారం జల్ది రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఇప్పటి వరకు చైర్మన్‌గా ఉన్న మంచె గోవర్ధన్ 4 సమావేశాలకు రానందున ఆయనను తొలగిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం నూతన చైర్మన్‌గా గంగుల నర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు జెల్ది రాములు, లక్ష్మయ్య, గంగుల నర్సయ్య, కూరపాటి రాములు, కొక్కుల సత్యనారాయణ, వంగరి రాములు, వేముల నర్సయ్య, పాశికంటి లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం


యాదగిరిగుట్ట రూరల్: సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ గంధమల్ల అశోక్

యాదగిరిగుట్ట రూరల్: ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో మంజూరైన డీఎమ్ఎఫ్‌టీ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు పనులను గురువారం ఎంపీపీ గంధమల్ల అశోక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొడ్రాజు వెంకటేశ్వర రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పసునూరు యాదయ్య గురువారం ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే శాలువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అన్నెబోయిన ఉమారాణి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. గురువారం మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. అనంతరం మృతురాలి భర్త నర్సింహ రావుకు రూ.31వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు డాక్టర్ జి.లక్ష్మీనర్సింహ రెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ పురుగుల వెంకన్న, నర్సింహ, జయశ్రీ, కురుమిళ్ల ప్రమీల, కారుపోతుల వెంకన్న, శ్రీను, మెంట నగేష్, పిట్టల బాలయ్య, మందుల సురేష్ పాల్గొన్నారు.

కొండగడప గ్రామంలో..

కొండగడప గ్రామంలో శివరాత్రి సత్తమ్మ ఇటీవల మృతి చెందింది. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి యాదయ్య, అంబటి విజయ్‌కుమార్, కస్తూరి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా కాజ్‌వే

- పూర్తిగా ధ్వంసమైన దూదివెంకటాపురం కాజ్‌వే
- మరమ్మతుల కోసం రూ.50లక్షలు మంజూరైనా ప్రారంభం కానీ పనులు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు


దూదివెంకటాపురం కాజ్‌వే కింద కూలిన రాతికట్టడం

రాజాపేట : మండలంలోని దూది వెంకటాపురం వాగుపై నిర్మించిన కాజ్‌వే పూర్తి ధ్వంసమవడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. కాజ్‌వేపై వాహన దారులు ఏమాత్రం అజాగ్రత్త వహించినా ఇక అంతే..కనీసం కాజ్‌వేకు ఇరువైపులా రక్షణ గోడ లేకపోవడం మరోవైపు కాజ్‌వే కింది భాగమంతా దెబ్బతినడంతో భారీ వాహనం ఒకటి వచ్చినా అతి జాగ్రత్తగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని సందర్భాలలో రెండు వైపులా పెద్ద వాహనాలు వస్తే ఇబ్బందులు కలుగుతున్నాయి. తప్పనిసరి పరిస్థితులలో ప్రయాణాలు సాగించాల్సి వస్తోందని ప్రయాణికులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏళ్లుగా మరమ్మతులు కరువు

ఈ కాజ్‌వే గుండా సిద్దిపేట జిల్లా గజ్వేల్, జగదేవపూర్ పరిసర ప్రాంతాల ప్రజలు దూదివెంకటాపురం, కొలనుపాక మీదుగా జనగాం వెళ్తుంటారు. ఎన్నో ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రతి ఏటా కురుస్తున్న భారీ వర్షాలకు కాజ్‌వే పునాదులు కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారింది. ఏ క్షణాన ఏమి జరుగుతుందోనని ప్రయాణికులు ప్రాణాలు అరచేతి పెట్టుకుని రాకపోకలు సాగిస్తున్నారు. అయితే కాజ్‌వే మరమ్మతుల కోసం ఏడాది క్రితం రూ.50లక్షలు మంజూరయ్యాయి. కానీ ఇప్పటి వరకు పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ఈ ఏడాది వాగు ప్రవాహం అధికంగా ఉంటే ఉన్న కాజ్‌వే కొట్టుకు పోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి కాజ్‌వే ప్రాంతంలో బ్రిడ్జి నిర్మించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



"మా గ్రామ వాగుపై ఏర్పాటు చేసిన కాజువే పునాదులు వరద ప్రవహానికి కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించాలంటే ఇబ్బందులు పడుతున్నాం. కాజ్‌వేపై ప్రయాణించే ప్రయాణికులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మించాలని పలువురు మార్లు విన్నవించిన ఎవరూ పట్టించుకోవడం లేదు.

– నేరెళ్ల మల్లేశం, దూది వెంకటాపురం

మరమ్మతులు చేయిస్తాం

"దూది వెంకటాపురం వాగుపై ప్రమాదకరంగా మారిన కాజ్‌వే మరమ్మతుల కోసం రూ.50లక్షలు మంజూరయ్యాయి. టెండర్ పూర్తయి పనులు చేపట్టకపోవడంతో రీకాల్ టెండర్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. త్వరలోనే కాజ్‌వే మరమ్మతులు పూర్తి చేయిస్తాం.

–భరత్, ఆర్‌అండ్‌బీ ఏఈ, రాజాపేట

భక్తిభావంతో మానసిక ప్రశాంతత

రామన్నపేట : భక్తిభావంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని బోగారం గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన, శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ పూస బాలమణి, జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, ఎంపీటీసీ గోగు పద్మాసత్తయ్య, మాజీ సర్పంచ్‌లు అంతటి పద్మారమేష్, గంపల రామచంద్రారెడ్డి, జెల్ల మార్కెండేయులు, రాపోలు బలరాం మండలకాంగ్రెస్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మద్దెపురి అయిలయ్య, గోగు హరిప్రసాద్, బొడ్డుపల్లి లింగయ్య, అర్చకుడు బేతోజు సత్యనారాయణశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

హెచ్‌ఎంల బాధ్యతల స్వీకరణ

గుండాల : మండలంలోని వివిధ గ్రామాల జెడ్పీహెచ్‌ఎస్‌లకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నియమితులయ్యారు. గురువారం వారు పదవీ బాధ్యతలు స్వీకరించారు. గుండాల జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా జి.చంద్రకళ, పెద్దపడిశాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పి.మురళీమోహన్, వస్తాకొండూర్ జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా జె.నర్సిరెడ్డి, సీతారాంపురం జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయురాలిగా ఎ.పద్మజ, వెల్మజాల జెడ్పీహెఎస్ ప్రధానోపాధ్యాయుడిగా ఎం.డి.గౌసోద్దిన్, సుద్దాల జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడిగా ఎం.అగ్గిరాములు, అనంతారం జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడిగా ఎం.పునర్వసులు బాధ్యతలు స్వీకరించారు. వారిని ఉపాధ్యాయులు సన్మానించారు.

అధిక ఫీజుల వసూళ్లను అరికట్టాలి

భువనగిరిటౌన్ : అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎస్‌యూఐ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏఓ జగన్ మోహన్ ప్రసాద్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల యజమానులు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠ్యపుస్తకాలు, ఇతర వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. వసూళ్లకు పాల్పడుతున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, జిల్లా కార్యదర్శి ఎండీ. మసూద్, బొల్లేపల్లి వినయ్, ఉపేందర్ గౌడ్, ఎండీ. అసద్, కార్తీక్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను బొంద పెట్టడమే లక్ష్యం

- ఎమ్మెల్యే మందుల సామేల్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌ను బొంద పెట్టడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు సింగిల్ విండో చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన పేలపూడి వెంకటేశ్వర్లు ఎన్నికైన సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఆయన తనయుడు అశోక్‌రెడ్డి సింగల్‌విండో చైర్మన్లుగా ఉన్న సమయంలో జరిగిన అవినీతి, అక్రమాలను వెలికితీస్తామన్నారు. మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేస్తున్న నాయకులకు, కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, మండల కార్యదర్శి రాచకొండ బాలరాజు, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, కంచర్ల యాదగిరిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, బద్దం నాగార్జున్‌రెడ్డి, మర్రిపల్లి యాదయ్య, ఎండీ.సమీర్, సత్యనారాయణ చౌదరి, పేలపూడి మధు, మందుల సురేష్, యాస లక్ష్మారెడ్డి, వెంకన్న, గుండు శ్రీను, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై అలసత్వం వహించొద్దు

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కాంట్రాక్టర్లు, అధికారులు అలసత్వం వహించొద్దని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు పురపాల సంఘం కార్యాలయంలో గురువారం చైర్‌పర్సన్ గుర్రం కవిత అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పట్టణంలో మెయిన్ రోడ్డుకు సంబంధించిన రోడ్డు పనులు, కల్వర్టు పనులు త్వరితగతిన పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇటీవల మంజూరైన రూ.10 కోట్ల నిధులకు ప్రతిపాదనలు తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్‌ను కోరారు. కాగా మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించేందుకు రెండు స్వచ్ఛ ఆటోలు, ఒక ట్రాక్టర్ ట్రాలీ కొనుగోలు చేయాలని సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, డెప్యూటీ ఈఈ మనోహరన్, ఏఈ సురేష్, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

- ఎమ్మెల్యే వేముల వీరేశం


రామన్నపేట : విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


ఆత్మకూరు(ఎం): విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయిలు

రామన్నపేట : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం రామన్నపేట మండలకేంద్రంతో పాటు, దుబ్బాక గ్రామంలో జరిగిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందజేశారు. దుబ్బాకలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానాన్ని ప్రసాదించే ప్రభుత్వ పాఠశాలలను బతికించుకునే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకు రావడానికి ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు అంకితభావంతో పని చేయాలన్నారు. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెంచడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పూస బాలమణి, జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, సింగిల్‌విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, ఎంపీటీసీలు ఎండీ రెహాన్, వనం హర్షిణీచంద్రశేఖర్, మడూరి జ్యోతి, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి,మండలకాంగ్రెస్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ యాకుబ్‌నాయక్, ఎంఈఓ శ్రీధర్, మండల నోడల్‌అధికారి గవ్వా జ్యోతి, ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్‌రెడ్డి, ఉయ్యాల భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని సర్వేపల్లి గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతుల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం పాఠశాలలో నాణ్యతమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన వసతి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాధిక, సీసీ లోడి భాస్కర్, అంగన్‌వాడీ టీచర్ అండాలు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్, భోజన ప్లేట్లు అందజేత


భువనగిరిరూరల్ : విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తున్న కృష్ణారెడ్డి


భూదాన్‌పోచంపల్లి : విద్యార్థులకు భోజన ప్లేట్లు అందజేస్తున్న బొక్క భూపాల్‌రెడ్డి

భువనగిరి రూరల్ : మండలంలోని వడపర్తి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి తన సొంత డబ్బులతో నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రం రాజు, అమ్మ ఆధర్శ పాఠశాల కమిటి చైర్మన్ మేడబోయిన పద్మ, ఉపాధ్యాయులు శైలజ, స్వరూప, ఉపేంద్రదేవి, రమేష్ పాల్గొన్నారు. జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు మామిడాల రమేష్, శ్రీపతి ప్రవీణ్, ఉట్ల శ్రీకాంత్, రామోజి రాజేష్, రాజబోయిన రాజు, అనిల్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉమ్మడి ఏపీ ఫారెస్ట్ ఆఫీసర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బొక్క భూపాల్‌రెడ్డి గురువారం భోజన ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలతో ఆత్మసంతృప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ నోముల మాధవ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సత్యశుభాకర్, నాయకులు పెద్దిరెడ్డి యాదగిరి, శెట్టి సురేశ్, పట్నం రాజశేఖర్, గరిసె వెంకటేశ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం స్థలాన్ని కాపాడాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరి: పట్టణంలోని ఇండోర్ స్టేడియానినికి సంబంధించిన స్థలాన్ని కాపాడాలని కోరుతూ బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో గురువారం పంచాయతీరాజ్ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ మాట్లాడుతూ ఇండోర్ స్టేడియానికి చెందిన మూడెకరాల ప్రహరీ నిర్మాణానికి వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి కోటేష్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, రమేష్, రాజ్‌కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సింగిల్‌విండో చైర్మన్‌కు సన్మానం


చైర్మన్, డైరెక్టర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు: మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం నూతన చైర్మన్‌గా ఎన్నికైన పేలపూడి వెంకటేశ్వర్లును గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానించారు. నూతన చైర్మన్‌గా ఎన్నిక కోసం సహకరించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను చైర్మన్‌తో పాటు డైరెక్టర్లు గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, బయ్యాని చంద్రశేఖర్, ఆకుల వెంకటేశ్వర్లు, జిట్ట లక్ష్మయ్య, కారుపోతుల ముత్తయ్య, తాళ్లపల్లి స్వామి, బుషిపాక సుజాత, బండ పద్మ సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, కంచర్ల యాదగిరిరెడ్డి, రామచంద్రు, బాలరాజు గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, యాస లక్ష్మారెడ్డి, సత్యనారాయణ చౌదరి, నాగార్జున్‌రెడ్డి, బయ్యాని చంద్రశేఖర్, కోమటి మత్స్యగిరి, యాదయ్య, నర్సింహ, గుండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైస్ చైర్మన్ బండ పద్మకు..

ఆత్మకూరు(ఎం): మోత్కూరు రైతుసహకార సంఘం వైస్ చైర్మన్‌గా ఎన్నికైన బండ పద్మతో పాటు రహీంఖాన్‌పేట డైరెక్టర్ తాల్లపెల్లి స్వామిని గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, నాయకులు కందడి దశరథ రెడ్డి, తండ శ్రీశైలం, ముద్దసాని సిద్దులు, కట్టెకోల హన్మంతు గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, బాషబోయిన పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ 'చామల'ను కలిసిన కాసోజు శంకరమ్మ

మోత్కూరు : భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, అంజయ్య, మాజీ సర్పంచ్ లెంకలపల్లి భిక్షం, చిందాల ఎల్లయ్య, బండ పెద్ద లింగయ్య, నల్ల రామనర్సయ్య, జిట్ట నర్సయ్య, జిట్ట సైదులు, మచ్చగిరి, బండ శ్రీశైలం, శివకుమార్, లోకేష్ పాల్గొన్నారు.


ఎంపీకి పూల మొక్క అందజేస్తున్న శంకరమ్మ, నాయకులు

ఫొటోగ్రాఫర్లపై దాడులు చేయడం తగదు

రామన్నపేట : ఫొటోగ్రాఫర్లపై దాడులు చేయడం తగదని ఆ సంఘం మండల అధ్యక్షుడు మొగిలి రమేష్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో ఫొటోగ్రాఫర్ పోలమోని లింగస్వామి పై దాడికి నిరసనగా గురువారం మండలకేంద్రంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాషమల్ల సంతోష్, గౌరవాధ్యక్షుడు నాగటి యాదయ్య, గోపగోని వెంకటరమణ, కాట్రేగు సంజీవ, నకిరేకంటి మహేష్, పగుడాల గణేష్, జినుక స్వామి, శ్రీకాంత్, నాగటి రవి, నకిరేకంటి శ్రీను, రుద్ర చంద్రశేఖర్, నోముల శివ, నకిరేకంటి రవి, చెనగోని సైదులు, చింతల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఫొటోగ్రాఫర్లు

ఎల్‌ఓసీ అందజేత

అడ్డగూడూరు : మండలంలోని మంగమ్మగూడెం గ్రామానికి చెందిన చినుముల సుస్మితకు మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే మందుల సామేలు గురువారం బాధితురాలి భర్త భూపాల్‌రెడ్డికి అందజేశారు. ఆయన వెంట అడ్డగూడూరు మాజీ సర్పంచ్ గోలి రాంరెడ్డి, నాయకులు మారిశెట్టి మల్లేష్ తదితరులు ఉన్నారు.

నర్సిరెడ్డికి నివాళి

వలిగొండ : మండలంలోని చిత్తాపురం గ్రామంలో సీపీఐ నాయకుడు కొల్లు నర్సిరెడ్డి ప్రథమ వర్ధంతిని గురువారం నిర్వహించారు. గ్రామంలోని నర్సిరెడ్డి స్థూపం వద్ద సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీ రాములు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోద సుదర్శన్, యాదయ్య, పైళ్ల యాది రెడ్డి, అంజయ్య, వీర స్వామి, ఎల్లంకి మహేష్, చేగూరి పాపయ్య,రవీందర్, యాదయ్య, లక్ష్మీనారాయణ, సాయి కుమార్, దేవేందర్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

మోత్కూరు : ఈ నెల 17న నిర్వహించనున్న 'మమతల పందిరి' కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని గురువారం ప్రజా భారతి సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు, కార్యదర్శి గుమ్మడెల్లి వెంకన్న ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యులు, తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ అధ్యక్షులు డాక్టర్ నందిని సిద్దారెడ్డి, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, ప్రముఖ సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు ఎస్.ఎన్.చారి, మాజీ కార్యదర్శులు మర్రి జయశ్రీ, టి.ఉప్పలయ్య, కోశాధికారి గాదె వెంకటేశ్వర్లు, ప్రతినిధులు బయ్యని వెంకటేశ్వర్లు, ఈ.రాంప్రసాద్, ఎస్.మనోహర్, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భువనగిరి : పట్టణంలోని కిసాన్‌నగర్‌లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పట్టణ విద్యుత్ ఏఈ సాయికృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కిసాన్‌నగర్‌లోని 11 కేవీ ఫీడర్ మరమ్మతుతుల కారణంగా ఆ కాలనీకి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

మోత్కూరులో..

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలోని సాయినగర్ కాలనీ, అంబేద్కర్ చౌరస్తా నుంచి నార్కట్‌పల్లి రోడ్డు వైపు వరకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెల నిర్మాణం, మరమ్మతులు చేసే పనిలో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

బీబీనగర్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

పాఠశాలకు గేట్ బహూకరణ

అడ్డగూడూరు : మండలంలోని ఆజింపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పాఠశాల ఉపాధ్యాయుడు బొప్పాని వెంకటేశ్వర్లు రూ.60 వేల విలువైన ప్రహ రీ గేటును గురువారం పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.పూలమ్మ, ఉపాధ్యాయులు సుగుణ, భిక్షం, అరుణ, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

మోత్కూరు : రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. గురువారం మండలంలోని రాగిబావి గ్రామంలో శిక్షణ తరగతుల కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పసునూరు చంద్రారెడ్డి, ఝున్నం వెంకట్‌రెడ్డి, పానుగుల్ల రమేష్, పసునూరు సంధ్య, ఝున్నం కళమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

రామన్నపేట : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్ల సాధన కోసం గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఆరు గ్యారంటీలలో భాగంగా ప్రకటించిన ఉచిత కరెంటు, సబ్సిడీ గ్యాస్‌ను అర్హులందరికీ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధానకార్యదర్శి మిర్యాల రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు మద్దెపురి ఐలయ్య, గన్నెబోయిన మధు, రావుల నరేష్, ఎనూతుల సురేష్, జంగిలి కోటి, రాపోలు రమేష్, నరేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

రామన్నపేట : మండలంలోని జనంపల్లిలో గల తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్నటువంటి టీచర్ల పోస్టులను అతిథి అధ్యాపకులతో భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ ఎస్.రాజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 9866559720 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

యాదగిరిగుట్టలో భారీ వర్షం

యాదగిరిగుట్ట : పట్టణంలో గురువారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. వర్షానికి ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున వరద నీరు ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అలాగే యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులు అవస్థలు పడ్డారు. వర్షంలో తడుస్తూనే క్యూలైన్‌లలో నిలబడ్డారు.


వర్షంలోనే క్యూలైన్లలో నిల్చున్న భక్తులు